## ఒక ఆరాధన సమస్య.

"ఇది ఎంత ప్రాముఖ్యతగ వున్నది" అని నీవు అడుగవచ్చును. మన తండ్రియైన దేవుడు మాత్రమే దీనిని చేసినట్లుగా ఇది ప్రాముఖ్యమైనదిగా వున్నది. ఇది ఒక రక్షణ సమస్యగా వుండలేదు. కాని ఇది ఖచ్చితమైన **ఒక ఆరాధన సమస్య!** యోహాను *4:23*లో యేసు చెప్పినది, **"యధార్ధముగా ఆరాధించువారు** ఆత్మతోను సత్యముతోను **తండ్రిని ఆరాధించు** కాలము వచ్చుచున్నది; అది ఇప్పుడును వచ్చియున్నది; **తన్ను ఆరాధించువారు** అట్టివారే కావలెనని **తండ్రి** కోరుచున్నాడు." శాస్త్రులలో ఒకడు వచ్చే ఆజ్ఞలన్నిటిలో ప్రధానమైనదేదని అడిగి నప్పుడు యేసు చెప్పినది (మార్కు *12:30*), "నీవు నీ పూర్ణ **హృదయము**తోను, నీ **పూర్ణాత్మ**తోనూ, నీ పూర్ణ **వివేకము**తోను, నీ పూర్ణ **బలము**తోను, నీ **దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునది** ప్రధానమైన *(అత్యంత ప్రాముఖ్యమైన) ఆజ్ఞ". ఈ ఆజ్ఞను నీవు కలిగియున్నావా? తండ్రియైన దేవునితో పూర్ణప్రేమలో వున్నావా?* ఆయన ఎంతో ప్రేమామయుడని, తన కుమారుడైన యేసు ద్వారా తన ప్రేమను వెల్లడించాడని పరిశుద్ధ లేఖనము నుండి తెలుసుకున్నాము (చూడము యోహాను 3:16).

## వాస్తవమును నీవు ఎదుర్కొనగలవా?

యేసు రక్తము వలననూ మరియు కల్వరిలో ఆయన సంపూర్తిచేసిన కార్యము వలననూ నీవు రక్షింపబడియున్నావా? యేసు చెప్పినది, "నా ద్వారానే తప్ప, యెవడును **తండ్రి యొద్దకు రాడు"** *(యెహాను 14:6)*. "యేసు **ద్వారా దేవుని యొద్దకు** వచ్చువారి పక్షమున; వారిని సంపూర్ణముగా రక్షించుటకు శక్తి మంతుడై యున్నాడు" *(హెబ్రి. 7:25)*. "అద్వితీయ సత్య దేవుడవైన నిన్నును, నీవు పంపిన **యేసు క్రీస్తును** ఎరుగుటయే **నిత్య జీవము"** *(యేసు పలికినది) (యోహాను 17:3)* "దుష్టులును **దేవుని మరచు** *జనులందరును పాతాలమునకు దిగి పోవుదురు" (కీర్త 9:17).*

## మనము ముఖ్యముగ చేయవలసిన దేమిటి?

**మనపాపములు నిమిత్తము మారుమనస్సు!** పౌలు ఏథెస్సులో అ యొపగు మధ్య నిలిచి అన్యజనులకు చెప్పినది *"(దేవుడు) ఇప్పుడైతే* **అంతటను అందరును** *మారుమనస్సు పొందవలెనని మనష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు; ఎందుకనగా తాను నియమించిన* **మనుష్యుని** *(యేసు) చేత నీతిననుసరించి భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి యొక దినమును నిర్ణయించియున్నాడు. మృతులలో నుండి ఆయనను లేపినందున దీని నమ్ముటకు అందుకని (దేవుడు) ఆధారము కలుగజేసియున్నాడు" (అ.కా. 17:30–31)*. గమనిక : యేసు పరలోకములో దేవునితో యుండి అప్పటికే 20 సంవత్సరములయినది, అయినప్పటికీ పౌలు ఆయనను " ఒక మానవుని" గానే సంబోధించాడు.

## యేసు నామములో బాప్తిస్మము పొంది తీరాలి.

"మారు మనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు **యేసు క్రీస్తు నామమున** *బాప్తిస్మము పొందుడి" (పేతురు పలికినది) (అ.కా. 2:38).* **"వారు** *ప్రభువైన* **యేసు నామమున** *బాప్తిస్మము మాత్రము పొందియుండిరి" (అ.కా. 8:16). (అ.కా. 10:48, 19:5; 22:16 కూడా చూడుము).* **"నమ్మి బాప్తిస్మము పొందినవాడు** *రక్షింపబడును" (యేసు చెప్పినది) (మార్కు 16:16).*

## మన ఆరాధన క్రమపద్ధతిలో వెళ్ళాలి !

ఆకాశ మధ్యమున ఎగురుతున్న శక్తిగల దూత ప్రకటించిన ఒక గొప్ప అంత్యకాల సందేశము, ప్రకటన *14:7* లో వున్నది, "మీరు **దేవునికి భయపడి ఆయనను మహిమపరచుడి;** ఆయన తీర్పుతీర్చు ఘడియవచ్చెను గనుక ఆకాశమును భూమిని సముద్రమును జలధారలను కలుగజేసిన వానికే **నమస్కారము చేయుడి".** మన యొక్క విమోచకుడు మరియు రక్షకుడైన యేసును స్తుతిస్తూ మహోన్నతమైన దేవుడుగా వున్న **తండ్రియైన దేవునిని ఆరాధించాలి!** మనము ఎన్నడూ ఎరుగనటువంటి దేవుని **దయ**ను మరియు **శక్తి**ని పొందుటకు (ఎవడైనను దేవభక్తుడై యుండిన.... ఆయన వాని మనవి ఆలకించును" యోహాను *9:31*). ప్రార్ధనలు ఎంతో ప్రతిఫలమును అనుగ్రహించగలవు! "యేసు దేవుని దయయందు.. వర్ధిల్లు చుండెను" (లూకా *2:52*). "దేవుని యొద్దకు రండి, అప్పుడాయన మీ యొద్దకు వచ్చును (యాకోబు *4:8*)

యేసుక్రీస్తు యొక్క పరిచారకుడు

Joel Hemphill

*ఈ భక్తిపూర్వకమైన అంశమును మరింత ఎక్కువగా అవగాహన చేసికొనులాగున పరిశుద్ధ గ్రంథమును చదువుటకు పరిశుద్ధాత్మ మిమ్మును ప్రేరేపించునుగాక. నేను వ్రాసిన "దేవునికే మహిమ చెల్లును గాక" అను పుస్తకమును కూడ సిఫారసు చేస్తున్నాను, వీటిని పేర్కొనబడిన అడ్రస్‌లో తీసుకొనగలరు.

జోయెల్ హెంపిల్ మరియు ఆయన భార్య లాబ్రిస్కా కలిసి 45 సంవత్సరముల నుండీ బోధన మరియు సువార్త సంగీత పరిచర్యను చేయుచున్నారు. వారు300 సువార్త గీతములు వ్రాసి పాడినారు, మరియు వారు, వారి కుటుంబ సభ్యులతో ప్రపంచ మంతా పర్యటించారు. అమెరికా ప్రభుత్వమునుండి వారు రచించి పాడిన అనేక పాటలకు గాను ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. జోయెల్ "సంవత్సరాంత గీత రచయిత" గా సువార్త సంగీత సహవాస సంఘము వలన 10 సార్లు ఎన్నిక కాబడినారు. వారు నెష్‌విల్లే, టెన్నీస్సి అను ప్రదేశములో వారి యొక్క నివాసమును ఏర్పరచుకున్నారు.


బోధన & సంగీత CDల కొరకు పుస్తకములు, ప్రార్థనావసరతల కొరకు, ఈ క్రింది అడ్రస్‌కు ఉత్తరము లేదా ఫోన్‌కు చేయవచ్చును.

For Free Gospel Tracts, Books & CD's Please Contact :

**HEMPHILL'S INTERNATIONAL MINISTRIES INDIA**

Office : 08855 - 279269
Cell : 9989326586

సహో. తాతపూడి ఎస్.ఎస్. సైమన్ పీటర్
7-19, ప్రియదర్శిని నగర్,
రావులపాలెం పోష్టు - 533 238.
తూ॥గో॥జిల్లా, ఎ.పి ఇండియా


# Can You Face Reality ?

# వాస్తవమును నీవు ఎదుర్కొనగలవా?

**Biblical Facts Concerning The Lord God and His son Jesus Christ**

ప్రభువైన దేవుడు మరియు ఆయన కుమారుడు యేసుక్రీస్తును గూర్చి పరిశుద్ధ గ్రంథము యొక్క సత్యములు

రచన : జోయెల్ హెంపిల్



